GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 227 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 10-02-2025 | పేజీలు : 3

## సీఎం పదవికి ఆతిశీ రాజీనామా



**టీ మీడియా ఫిబ్రవరి 9 ఢిల్లీ :** దిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆతిశీ, తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ నేపథ్యంలోనే గవర్నర్ దిల్లీ శాసనసభను రద్దు చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇంటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెళ్లారు. దిల్లీ సీఎం విషయంపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. శనివారం వెలువడిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఆమ్ ఆద్మీని బీజేపీ ఓడించింది. ఈ నేపథ్యంలో సీఎం పదవికి ఆతీశీ రాజీనామా చేశారు. ఆప్? నేత అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి గతేడాది సెప్టెంబర్?లో బయటకు వచ్చాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రజలు మళ్లీ తనను మళ్లీ గెలిపించే వరకూ పదవిలో ఉండను అంటూ సీఎంగా ఆతిశీని ప్రతిపాదించారు. దీంతో ఆమె అనూహ్యంగా ఆతిశీ సీఎం పదవిని చేపట్టారు. ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఒకదశలో వెనుకంజలో ఉన్న ఆమె ఆ తర్వాత పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు.

# 31 మంది ఎమ్మెల్యేల పై క్రిమినల్ కేసులు

- 17 మందిపై తీవ్ర నేరాభియోగాలు
- 2020లో లో 43 మందికి నేర చరిత్ర
- అప్పుల్లో నంబర్ 1 పర్వేశ్ వర్మ
- ఏడీఆర్ సంస్థ నివేదిక






**టీ మీడియా ఫిబ్రవరి 9 ఢిల్లీ :** ఈసారి దిల్లీ అసెంబ్లీ పోల్స్‌లో ఎన్నికైన 70 మంది ఎమ్మెల్యేల్లో 31 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి దిల్లీ ఎమ్మెల్యేలలో నేరచరితుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం సానుకూల పరిణామం. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అయిన వారిలో అత్యధికంగా 43 మంది నేరచరితులే ఉండటం గమనార్హం. ఈ మేరకు వివరాలతో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ నివేదికను విడుదల చేసింది. ఇటీవలే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మొత్తం 699 మంది అభ్యర్థుల అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను ఏడీఆర్ రూపొందించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్న వారిలో తీవ్ర నేరాలకు పాల్పడినవారు కూడా ఉండటాన్ని ఆందోళనకర అంశంగా ఏడీఆర్ పేర్కొంది. దిల్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 17 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయని తెలిపింది. వీరిలో పలువురిపై హత్యాయత్నం, మహిళలపై నేరాలతో ముడిపడిన అభియోగాలు నమోదైనట్లు వెల్లడించింది. ఈసారి ఎన్నికైన ఒక ఎమ్మెల్యేపై హత్యాయత్నం కేసులు, మరో ఇద్దరిపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు అఫిడవిట్లలోని సమాచారంతో వెల్లడైంది. 2020లో జరిగిన దిల్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అయిన 37 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నట్లు ఏడీఆర్ గుర్తుచేసింది. ప్రస్తుతం పార్టీలవారీగా చూస్తే బీజేపీ తరఫున గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 16 మందిపై, ఆప్‌నకు చెందిన 22 మంది ఎమ్మెల్యేల్లో 15 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆప్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

### 70 మంది ఎమ్మెల్యేలకు రూ.1,542 కోట్ల ఆస్తులు

దిల్లీ పోల్స్‌లో కొత్తగా ఎన్నికైన 70 మంది ఎమ్మెల్యేలకు మొత్తం రూ.1,542 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఏడీఆర్ నివేదిక తెలిపింది. ఈ లెక్కన ప్రస్తుతం దిల్లీలోని ఒక్కో ఎమ్మెల్యేకు సగటున రూ.22.04 కోట్ల ఆస్తి ఉంది. 2020లో దిల్లీలో ఒక్కో ఎమ్మెల్యే సగటు ఆస్తి విలువ కేవలం రూ.14.29 కోట్లే. అంటే ఈసారి ఎన్నికల్లో మరింత సంపన్నులే పోటీ చేశారు. ఆస్తులపరంగా బీజేపీ ఎమ్మెల్యేలే టాప్‌లో ఉన్నారు. ఈ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.28.59 కోట్లుగా ఉంది. ఆప్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి విలువ రూ.7.74 కోట్లే. రూ.115 కోట్ల నుంచి రూ.259 కోట్ల రేంజులో ఆస్తిపాస్తులను కలిగిన ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గెలిచారు. ఇక ఇదే సమయంలో ఆప్ నుంచి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేల ఆస్తి విలువ రూ.20 లక్షలలోపే ఉంది.

### అప్పుల్లో నంబర్ 1 పర్వేశ్ వర్మ

ఈసారి దిల్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల్లో 44 శాతం మందికి రూ.10 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నాయి. కేవలం 3 శాతం మందికే రూ.20 లక్షలలోగా ఆస్తిపాస్తులు ఉన్నాయి. 23 మంది ఎమ్మెల్యేలు తమకు రూ.1 కోటికిపైగా అప్పులు ఉన్నాయని ప్రకటించారు. అప్పుల విషయంలో అరవింద్ కేజ్రీవాల్‌పై గెలిచిన బీజేపీ నేత పర్వేశ్ వర్మ నంబర్ 1 స్థానంలో ఉన్నారు. ఈయనకు ఏకంగా రూ.74 కోట్ల అప్పులు ఉన్నాయట. అత్యంత సంపన్న బీజేపీ ఎమ్మెల్యేల్లో కర్నైల్ సింగ్ (రూ.259.67 కోట్లు), మంజీందర్ సింగ్ సిర్సా (రూ.248.85 కోట్లు), పర్వేశ్ వర్మ (రూ.115.63 కోట్లు) ఉన్నారు.

### విద్యార్హతలు, వయస్సు


దిల్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో 64 శాతం మంది డిగ్రీ అంతకంటే ఎక్కువ విద్యార్హతలను కలిగి ఉన్నారు. ఐదోతరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నామని 33 శాతం మంది ఎమ్మెల్యేలు అఫిడవిట్లలో ప్రకటించారు. కొత్త ఎమ్మెల్యేల్లో 67 శాతం మంది 41 నుంచి 60 ఏళ్లలోపువారు, 20 శాతం మంది 60 ఏళ్లకు పైబడిన వారు ఉన్నారు. 2020 ఎన్నికల్లో 8 మంది మహిళలు దిల్లీ అసెంబ్లీకి ఎన్నికవగా, ఈసారి ఐదుగురు వనితలే ఎన్నికయ్యారు. వివిధ పార్టీలకు చెందిన 22 మంది ఎమ్మెల్యేలు వరుసగా మరోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వీరి సగటు ఆస్తులు 2020 ఎన్నికల నాటితో పోలిస్తే 25 శాతం మేర పెరిగి రూ.7.04 కోట్ల నుంచి రూ.8.83 కోట్లకు పెరిగాయి.

### ఆప్ నుంచి ఆమె ఒక్కరే

బీజేపీ తరఫున ప్రస్తుతం నలుగురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆప్ నుంచి అతిశీ ఒక్కరే మహిళా ఎమ్మెల్యే. 2020లో ఆప్ నుంచి అత్యధికంగా 8 మంది మహిళలు ఎమ్మెల్యేలు అయ్యారు. కొత్త ఎమ్మెల్యేలలో 61 శాతం మంది తమ ప్రొఫెషన్ రాజకీయాలు లేదా సామాజిక సేవ అని వెల్లడించారు. 2020 ఎన్నికల్లో 67 శాతం మంది ఈ విధమైన సమాచారమిచ్చారు. బిజినెస్‌ను ప్రొఫెషన్‌గా వెల్లడించిన ఎమ్మెల్యేల సంఖ్య 29 శాతం నుంచి 49 శాతానికి పెరిగింది. దిల్లీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేల సగటు వయసు 52 ఏళ్లు. ఈ వివరాలను పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ నివేదికలో ప్రస్తావించారు.

# ఒకే దేశం, ఒకే ఎన్నిక నినాదం

## -వెనక ప్రధాని మోదీ రహస్య ఏజెండా
## -సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా ఫిబ్రవరి 9 ,హైదరాబాద్ బ్యూరో :** ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదం వెనక ఒకే వ్యక్తి ఒకే పార్టీ అనే ప్రధాని మోదీ రహస్య ఏజెండా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేరళలో మాతృభూమి అనే దినపత్రిక తిరువనంతపురంలో నిర్వహించిన మాతృభూమి ఇంటర్‌నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడాదిలో సుపరిపాలన ఎంత మార్పు తెస్తుందో చెప్పేందుకు తెలంగాణ ప్రభుత్వం నిదర్శనమని తెలిపారు. ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, లండన్, దుబాయ్‌లతో పోటీ పడేలా హైదరాబాద్‌ను అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టినట్లు వివరించారు. విద్యా, నైపుణ్యాలే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్న ముఖ్యమంత్రి తగ్గట్టుగానే స్కిల్ యూనివర్సిటీ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. ప్రపంచానికే రోల్ మోడల్‌గా తెలంగాణ : తెలంగాణను ప్రపంచంలో మోడల్?గా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో ఉన్నానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు కాపాడుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం వల్లే తెలంగాణ ప్రజలు ఆమెను ప్రేమిస్తున్నారన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని రేవంత్ మండిపడ్డారు. కనీసం 25 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురాలేకపోయారన్నారు. రాజకీయ పార్టీలది పరిమిత పాత్ర. ప్రజలు కలిసి రావాలి. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని దక్షిణ భారతదేశ ప్రజలు ఆలోచించాలి. నరేంద్ర మోదీ, బీజేపీ నేతలు ప్రతిదాన్ని ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతిదీ చేతివేళ్లతో నియంత్రించాలని అనుకుంటున్నారు. కాబట్టి మనం స్పందించాల్సిన సమయం ఇది. మీరు ఏ రాజకీయ పార్టీని గానీ, రాజకీయ నాయకుడిని గానీ అడిగితే, వారికి సొంత ఎజెండా ఉంటుంది. వారు ఈ అంశం ద్వారా కొన్నింటిని పరిష్కరించుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ప్రజలు కలిసి రావాలి, మనం ఎవరితోనైనా పోరాడాలి. అవసరమైతే దీనిపై చొరవ తీసుకోవడానికి నేను సిద్ధం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రివిద్యా, నైపుణ్యాలే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతలు : ప్రపంచంలో హైదరాబాద్‌కు ముఖ్యస్థానం ఉండేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు కనీస మద్దతు ధర, క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలు తమ ప్రభుత్వంలో కలికితురాయిలాంటివని వెల్లడించారు. విద్యా, నైపుణ్యాలే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్న ముఖ్యమంత్రి తగ్గట్టుగానే స్కిల్ యూనివర్సిటీ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయదినోత్సవంగా ఫిబ్రవరి 4 : కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను అసెంబ్లీలో ప్రకటించామని తెలిపారు. ఇకనుంచి ఫిబ్రవరి 4 తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్న తెలంగాణకు కేంద్ర సహకారం ఉండాలా వద్దా అని రేవంత్ ప్రశ్నించారు

# ఢిల్లీ మోడల్‌తో చుక్కెదురు

## పంజాబ్‌లో వ్యూహం మార్చాల్సిందేనా?



**టి మీడియా, ఫిబ్రవరి 9,ఢిల్లీ:**


అతి తక్కువ కాలంలోనే జాతీయ పార్టీ హోదాను పొందిన ఆమ్ ఆద్మీ పార్టీకి తాజా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనేక రాష్ట్రాల్లో 'దిల్లీ మోడల్'ను ప్రచారం చేసుకున్న ఆ పార్టీకి ఇప్పుడది పునరాలోచనలో పడేసింది. ఈ క్రమంలో పంజాబ్‌లో మాత్రమే అధికారంలో ఉన్న ఆప్‌నకు తన విధానం మార్చుకునే పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీ పనితీరును మెరుగుపరచుకోవాలంటే పంజాబ్‌లో నిర్దిష్ట అభివృద్ధి మోడల్‌పై దృష్టి సారించాల్సిందేనని సూచిస్తున్నారు.

ప్రజల తిరస్కరణకు గురైన ఆప్ నేతలు చెప్పిన దిల్లీ మోడలే ప్రస్తుతం పంజాబ్‌లో అమలు అవుతోంది పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ షాహీద్ భగత్ పేర్కొన్నారు. దిల్లీ ప్రజలే దీనికి మద్దతు ఇవ్వకపోతే, ఇంకా పంజాబ్‌లో ఎలా మద్దతు లభిస్తుందని చెప్పారు. దిల్లీలో ఆప్ అనుసరించిన విధానానికి ఎలాంటి ఫలితం వచ్చిందో, అదే మోడల్‌ను అమలు చేస్తున్న పంజాబ్‌కు అదే పరిస్థితి ఎదుర్కొనే అవకాశం ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే పంజాబ్‌లో నిర్దిష్ట ప్రణాళిక అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పంజాబ్‌లో దిల్లీ మోడల్ పనిచేయదనే పాఠాన్ని వాళ్లు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. దాదాపు దశాబ్దం పాటు దిల్లీని పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ పొరుగు రాష్ట్రాలపై ప్రభావాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పంజాబ్‌లో ఉచిత కరెంటు, మహిళలకు నెలకు రూ.వెయ్యి, విద్యతోపాటు మెరుగైన ఆరోగ్య సదుపాయాలతో దిల్లీ తరహాలో అభివృద్ధి చేస్తామని ఆప్ హామీ ఇచ్చింది. 2022లో పంజాబ్‌లో 117 స్థానాలకు గాను 92 చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టింది. 2024లో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 13 స్థానాలకు గాను కేవలం మూడు స్థానాల్లోనే విజయం సాధించగలిగింది. ఇక దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సహా మంత్రులు, ఆప్ అగ్రనేతలు విస్తృత ప్రచారం చేశారు. పంజాబ్‌లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పినప్పటికీ, దిల్లీ ప్రజలు మాత్రం ఏ మాత్రం మొగ్గు చూపలేదు. దీంతో రానున్న రోజుల్లో పంజాబ్‌లో ఆప్‌నకు సవాళ్లు ఎదురుకావడమమే కాకుండా 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు విపక్షాలకు ఒక మంచి అవకాశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే సమయంలో నేతలు ప్రలోభాలకు గురికాకుండా చూసుకోవడం, పార్టీని ఏమేరకు పటిష్టంగా ఉంచుతుందనే విషయంపైనే ఆప్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో...
# మరో భారీ ఎన్‌కౌంటర్...
## 31 మంది మావోయిస్టులు మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 9,బీజాపూర్ :**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.



ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందారు. మరికొంత మంది జవాన్లకు గాయాలవ్వడంతో, ఆస్పత్రికి తరలించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టుల కోసం పోలీసుల బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. అటవీప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి బలగాలు. ఈ ఏడాది బీజాపూర్‌లో ఇప్పటివరకు 56 మంది నక్సలైట్లు హతమయ్యారు. మొదటి ఎన్‌కౌంటర్‌లో 5 మంది .. రెండవ ఘటనలో 12 మంది.. మూడో ఎన్‌కౌంటర్లో మరో 8 మంది మృతి మావోయిస్టులు హతమయ్యారు. తాజా ఎన్‌కౌంటర్లో మరో 31 మంది మావోయిస్ట్‌లు మృతి చెందారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంశాఖ లెక్కలు ప్రకారం దేశంలో 2004-14తో పోలిస్తే 2014-23లో వామపక్ష వాద హింస 52 శాతం, మరణాల సంఖ్య 69శాతం తగ్గింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు ఆపరేషన్‌లు చేపట్టాలని గతేడాది కేంద్రమంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు నిర్దేశించడంతో శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో డీజీపీలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్‌ల డైరెక్టర్ జనరల్‌లు, ఇండో-టిబెటియన్ బార్డర్ పోలీసులు, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారులున్నారు. ముందస్తు ఆపరేషన్‌ల ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అమిత్‌షా తన లక్ష్యాన్ని నెరవేర్చుకుంటారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతెందుకు అబూజ్‌మడ్. మావోయిస్టుల కార్యకలాపాలకు అడ్డా. ఇప్పుడలాంటి కీలకమైన ప్రాంతం కూడా కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లింది.

## మణిపుర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా




**టీ మీడియా ఫిబ్రవరి9,మణిపుర్:** సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన తన రాజీనామా లేఖను సమర్పించారు. ఆయన వెంట బీజేపీ, ఎన్‌పీఎఫ్ పార్టీలకు చెందిన 14 మంది ఎమ్మెల్యేలు, మణిపుర్ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎ.శారద, పార్టీ సీనియర్ నేత సంబిత్ పాత్ర ఉన్నారు. ఫిబ్రవరి 10 నుంచి మణిపుర్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సెషన్‌లో బీరెన్ సింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజు(ఫిబ్రవరి 7న) ప్రకటించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు శనివారం రోజు (ఫిబ్రవరి 8న) అధికార ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యేలతో బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి సచివాలయంలో భేటీ అయ్యారు. బీజేపీ పెద్దల నుంచి పిలుపు రావడం వల్ల ఆదివారం ఉదయం బీరేన్ సింగ్ హుటాహుటిన దిల్లీకి వెళ్లారు. అక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. దిల్లీ నుంచి ఇంఫాల్‌కు తిరిగి వచ్చిన వెంటనే బీరేన్ సింగ్ నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు రాజీనామా లేఖను అందించారు. మణిపుర్ అసెంబ్లీ సెషన్‌కు సరిగ్గా ఒకరోజు ముందు ఈ పరిణామం జరగడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

### అందుకు గర్విస్తున్నా..

బీరెన్ సింగ్ తన రాజీనామా లేఖలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ల పాటు మణిపుర్ ప్రజలకు సేవ చేసినందుకు గర్విస్తున్నట్లు చెప్పారు. తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. మణిపుర్ అభివృద్ధి కోసం తన హయాంలో చేపట్టిన చాలా ప్రాజెక్టులకు కేంద్ర సర్కారు నుంచి పూర్తి సహకారం లభించిందన్నారు. ఫిబ్రవరి 10 నుంచి జరగనున్న మణిపుర్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలన్నీ లేవనెత్తుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ రంగంలోకి దిగి మణిపుర్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఈక్రమంలోనే బీరెన్ సింగ్‌ను దిల్లీకి పిలిపించి, మణిపుర్ హింసాకాండతో ముడిపడిన పలు అంశాలపై ఆయనతో చర్చించింది. ఆ వెంటనే ఆయన ఇంఫాల్‌కు తిరిగొచ్చి రాజీనామా చేయడం గమనార్హం. మణిపర్?లో దాదాపు రెండేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ, కుకీ తెగల మధ్య ఈ ఘర్షణలు జరిగాయి. 2023 సంవత్సరం మే 3న మొదలైన ఈ ఘర్షణల్లో ఎంతోమంది మాన, ప్రాణాలు నష్టం జరిగింది. దాదాపు 250 మందికిపైగా చనిపోయారు. 65వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు.



### సమ్మె నోటీసుపై...
# నిరంకుశంగా యాజమాన్యాలు
### -రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్

**టీ మీడియా ఫిబ్రవరి 9 , ఖమ్మం :** టీజీఎస్ ఆర్టిసి ఖమ్మం డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు గేట్ మీటింగ్ ను ఖమ్మం డిపో జేఏసీ చైర్మన్ బేతంపుడి బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించినారు. ఈ మీటింగ్ ఉద్దేశించి ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ మాట్లాడుతూ తేదీ 27 జనవరి 2025న రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని. సమ్మె నోటీసుపై ప్రభుత్వ,యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయవలసి వస్తుందని తెలియజేస్తూ కార్మిక శాఖ తేదీ 10 ఫిబ్రవరి 2025 న సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ కార్మిక శాఖ అంజయ్య భవన్ కు చర్చలకు పిలిచినారని,ఈ చర్చలలో యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకొనకపోతే సమ్మె చేయటానికి వెనకాడ బోమని తెలియజేసినారు. ఆర్టీసీలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని,2021 వేతన సవరణ వెంటనే అమలు చేసి వాటి ఎరియర్స్ తో పాటు 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్సును పెంచి ఆరియర్స్ ను చెల్లించాలని,ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు ఇవ్వాలని,జేబీఎం సంస్థ ద్వారా ఎలక్ట్రికల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయాలని కోరినారు. బ్రెడ్ విన్నర్ స్కీం లో ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని, గత పది సంవత్సరాలుగా అన్యాయంగా సస్పెండ్ రిమూవ్ అయిన కార్మికులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని,ఇప్పటివరకు రిటైర్ అయినటువంటి కార్మికులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, అన్ని కేటగిరీల ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త బస్సులను కొనుగోలు చేసి అన్ని రకాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని, అయ్యర్ పెన్షన్ లో వస్తున్న ఇబ్బందులను తొలగించాలని,తదితర ఇరవై ఒక్క డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఖమ్మం డిపో ఉద్యోగులు కార్మికులందరూ జేఏసీ ఏ రోజు సమ్మె చేయమని పిలిపించిన సమ్మె చేయటానికి సిద్ధంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా కార్మికులందరూ సమ్మె చేయడానికి సిద్ధమని తెలియజేసినారు. ఈ గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు గుడి బోయిన శ్రీనివాసరావు,దామాల లాజర్, పెద్దిపాక వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, రామకృష్ణ,సత్యవతి వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం

- మంత్రి జూపల్లి , ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్యారెంటీల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి రూ. 18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ముందుగా పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోని పల్లి గ్రామంలో రూ. 9.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామ పంచాయతీలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయిన్ పనులకు శంఖుస్థాపన చేశారు. గట్ల ఖానాపూర్ లో రూ. 3.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్ మంగంపల్లి బి.టి రోడ్డు, రూ. 10 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు పనులకు, రూ. 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసన సభ్యులతో కలసి శంఖుస్థాపన చేశారు. మదిగట్ల గ్రామ పంచాయతీలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు కు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేశంఖుస్థాపన చేశారు. మంత్రి జూపల్లి, తూడి మేఘా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మోజర్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన కామన్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. అల్వాల గ్రామ పంచాయతీలో అల్వాల నుండి పెద్దమందడికి రూ. 4.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి రోడ్డు, గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఆ తర్వాత చిన్న మందడి గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు, రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. వీరాయ పల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్, సి.సి రోడ్డు పనులకు ఆర్డీఓ, గ్రామ రాజకీయ ప్రతినిధులతో కలిసి శంఖుస్థాపన చేశారు.

పామిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు. పామిరెడ్డి పల్లి, జంగమయపల్లి - బలిజపల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు భూమి పూజ చేశారు. జంగమాయ పల్లి నుండి మమ్మయపల్లి వరకు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మ్ మచనున్న బి.టి రోడ్డు పనులకు,దొడగుంట పల్లి గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు అదే విధంగా అంకయపల్లి తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అదే విధంగా పెద్దమందడిలో రూ. 5 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి,జగత్ పల్లి గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు మణిగిల్ల గ్రామ పంచాయతీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైన్ పనులకు శంఖుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**టీ మీడియా,ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి):**



సింగరేణి మండలం బల్లునగర్ కు చెందిన గూగులోత్. రవి (బెల్ రవి) ఆదివారం కారేపల్లి లో నూతనముగా నిర్మిస్తున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామీ దేవాలయ నిర్మాణానికి 5116/ విరాళముగా అందించారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన జి .రవి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆలయ నిర్మాణానికి దాతలు మంచి మనసుతో ముందుకు రావాలని కోరారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన ఎంట్ల రవి ఇటీవల అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఈ విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారిని పరామర్శించడం జరిగింది. పౌష్టికాహారం తీసుకోని త్వరగా కోలుకోవాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నర్సమ్మ ఇటీవలే హార్ట్ కు స్టన్స్ వేయించుకున్న విషయం తెలుసుకున్న జిల్లెల చిన్నారెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న పాల్గొన్నారు. అదే విధంగా వనపర్తి పట్టణం ఆరో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లాలూ నాయక్ ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ గురై ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వాళ్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న పాల్గొన్నారు. వనపర్తి పట్టణం ఆరో వార్డ్ కు చెందిన వెంకట్, సుగురు రామస్వామి ఇటీవలే మరణించిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని అది వారి కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని ధైర్యం చెప్పారు.



## కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రామంలో కాంగ్రెస్ నేతలు

**టీ మిడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని కే వి ఆర్ కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కె వి ఆర్ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దూసకంటి పద్మ రావు, శామీర్పేట్ ప్రకాష్,క్యాసరం సత్యనారాయణ, మహేందర్ వంశీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగాతిరుముడి మహోత్సవం

- వేడుకలను తన్మయంతో తిలకించిన భక్తులు

**టీ మీడియా,ఫిబ్రవరి 9,కామేపల్లి :**

శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి మాల ధారణ దీక్ష స్వాముల ఇరుముడి వేడుకలు ఘనంగా,వైభవంగా నిర్వహించారు.ఆదివారం కామేపల్లి మండలం,తాళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ స్వామి మాల ధరించిన స్వాములు 41 రోజులు దీక్ష ముగించుకొని తాళ్లగూడెం శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవాలయంలో ఇరుముడి వేడుకల కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.దీంతో మాలాధారులు,బంధువులతో గ్రామంలో పండుగ వాతావరణంనెలకొంది.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.41 రోజులు పాటు దీక్ష చేసి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని మాల ధరించిన స్వాములు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు అమ్మవారి దర్శనానికి భక్తిశ్రద్ధలతో బయలు దేరి వెళ్లారు.ఈ కార్యక్రమాన్ని కంపసాటి కృష్ణ గురు స్వామిఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 9, అశ్వరావుపేట:**

దమ్మపేట మండలంగురువాయిగూడెం సమీపంలో గల అతి పురాతన కాకతీయుల కాలంనాటి శ్రీ శంకరగిరి దుర్గేశ్వర (శివుడు కనకదుర్గమ్మ అమ్మవారి) ఆలయాలు వాటి పరిసరాలను ఆలయ కమిటీ పెద్దలు కమిటీ సభ్యులతో కలసి దుర్గమ్మ గట్టు ఆవరణాన్ని ఎమ్మెల్యేజారె ఆదినారాయన పూర్తిగా పరిశీలించి పెద్దల సహకారంతో పురాతన సంస్కృతులు ఆలయాల విశిష్టతలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల చరిత్రను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్వ వైభవం తీసుకొచ్చి దేవాలయాలను అభివృద్ధి చేస్తారని మాటఇచ్చారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.పి.వివేకానంద

**టీ మీడియా, ఫిబ్రవరి9,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా, బి.ఆర్.ఎస్. పార్టీ విప్, ఎమ్మెల్యే శ్రీ కే.పి.వివేకానంద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు. అనంతరం భక్తులతో మాట్లాడి, వారి అభిప్రాయాలనుతెలుసుకున్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, నయకులు వారాల వినోద్, రాఘవరెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి గౌడ్, వెంకటస్వామి, రాజ్ కుమార్,దొడ్ల శ్రీనివాస్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, వెంకటేష్, మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని అంగరంగ వైభవంగా జరుగుతున్న కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వరాల వినోద్, జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాసేవలో ఉండడమే ఆత్మ సంతృప్తి

- వాకిటి.శ్రీధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**

ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో పదవీ కాలం ముగించుకున్న మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీ అందరి సహకారముతో నాలుగు పర్యాయాలు కౌన్సిలర్ గా ఎన్నికై పట్టణ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని మొదటి మెట్టు వేసిన ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగులకు రుణపడి ఉంటాను అని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ వాకిటీ శ్రీధర్ మా పట్ల ఎంతో ఆప్యాయత మెలిగారని మా సంఘం అభివృద్ధికి అన్ని రకాలుగా వారు సహకరించారని వారు ఇంకా ఉన్నత పదవులు చేపట్టి మాకు పట్టణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాంరెడ్డి, ఉపాధ్యక్షులు రాంచందర్ రెడ్డి, సెక్రటరీ అంజయ్య, ఉపేంద్ర, సత్యనారాయణ గౌడ్, రాఘవా రెడ్డి, సహదేవ్ గౌడ్, సత్యారెడ్డి, బీవీ రావు, సత్యారెడ్డి, కాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు మృతి

- కేసులు నిర్బంధాలు లెక్కచేయని ధీశాలి
- నివాళ్లు అర్పించిన నాయకులు

**టీ మీడియా,ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి):**





కారేపల్లి మండలం విశ్వనాధపల్లికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు(58) ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వనాధపల్లి ప్రాంతంలో పార్టీని రక్షించటంలో సమరశీల పోరాటాలలో వెనకడుగు వేయని నికార్సైన కార్యకర్త అని అన్నారు. అనేక కేసులు, నిర్భాంధాలు, శత్రువుల దాడులు ఎదుర్కోని తోటి కార్యకర్తల మానసిక స్థైర్యం కోల్పోకుండా అండగా ఉన్నారన్నారు. పార్టీకి వచ్చిన అనేక ఆటుపోట్లలో పార్టీరక్షించటంలో కృషి చేశారన్నారు. గంగాధరణి కుటుంబం సీపీఐ(ఎం)కు పెట్టని కోట అని వారి ఇల్లు పార్టీ కార్యాక్రమాలకు అడ్డగా ఉందన్నారు. చేతపట్టిన ఎర్రజెండాను కడవరకు ఎత్తిపట్టిన అమరజీవి గంగాధరణి నాగేశ్వరరావు ధన్యజీవి అని కొనియాడారు. ప్రజాపోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయటమే నాగేశ్వరరావు ఇచ్చే నివాళ్లు అని అన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, తుమ్మోజు రాంమ్మూర్తి, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి నర్సయ్య, మేస్త్రీ సైదులు, సూరపురెడ్డి ఇంద్రారెడ్డి, దొంతు అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**టీ మీడియా,ఫిబ్రవరి 9,కామేపల్లి :**



బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి రోజైన ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ కోరారు.ఆదివారంకామేపల్లిలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13,14,15 తేదీలలో సేవలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ మరియు శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలుఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ, నగేష్ రెడ్డి, తులసి, మౌనిష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా ఫిబ్రవరి 9,అశ్వాపురం :**



నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, భద్రాచలం వారి ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలోని గొందిగూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హాస్పిటల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నీరజా మల్టీ స్పెషాలిటీ డాక్టర్ వైద్యులు నీరజ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 400 మంది ప్రజలకు వారి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకొని చికిత్స అందిచారు.అనంతరం చిన్న పిల్లల వైద్యనిపుణులు శ్రీకాంత్ రెడ్డి చిన్న పిల్లలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకుని చికిత్స నిర్వహించి మందులు అందించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులందరికీ ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు చేసి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు,ఆర్ఎంపీ డాక్టర్లు నరసింహారావు, నాగరాజు, ఆదిత్య,మిథున్, మురళి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవి జాతరలో పాల్గొన్నారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూశ్రీ శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలలో రావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో గుడి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మన్నె ప్రసాద్, నేమురీరి రమేష్ గౌడ్, మహేష్,మల్లేష్ యాదవ్, గోపాల్,చౌడ శ్రీనివాస్,కూన రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాగిళ్ళ శ్రీనివాస్, చంద్రయ్య, ఉల్పి శామ్,మోటె శ్రీనివాస్,రమేష్ మంజుల్కర్, పులి సందీప్ గౌడ్, ఆరవ వెంకట్ మొహమ్మద్ షాకీర్, గుమస్తా మధు, సుజీత్ రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## డిఏలను వెంటనే ప్రకటించాలి


- టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

**టీ మీడియా, ఫిబ్రవరి 9,వనపర్తి బ్యూరో :**




ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డిఏ లను వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఒక్క డీఏ ప్రకటించిందిని , మిగతా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని కోరారు. సంవత్సరాలుగా తరబడి ఇ కుబెర్లలో పేరుకుపోయిన మెడికల్ రియంబర్స్మెంట్, పార్ట్ ఫైనల్ ,సరెండర్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనారోగ్య బాధ్యత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కే.జ్యోతి,బి. వెంకటేష్ కోశాధికారి తిమ్మప్ప, కార్యదర్శులు హామీద్,పి. శ్రీనివాస్ గౌడ్ , అరుణ, జి.మురళి, జి.కృష్ణ టి.చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం





**టీ మీడియా ఫిబ్రవరి 9 ముదిగొండ :** ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులమైన మనం ఈ ప్రాంత అబివృద్ధికి,మన పాఠశాల అభివృద్ధికి అదేవిధంగా సమాజ అభివృద్ధి లో భాగస్వామ్యులము అవుదామని ముదిగొండ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి,రాష్ట్ర గిడ్డంకుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం వెంకటాపురం గ్రామంలోని రాయల కమలమ్మ(ఆర్ కె) ఫంక్షన్ హాల్ లో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అధ్యక్షతన ఏర్పాటైన 1974 -75 నుండి 1989-90 వరకు ముదిగొండ హైస్కూల్లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం ఆందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు తల్లీ,దండ్రుల తర్వాత మూడో స్థానం పొందారని వారి శిష్యులము గా మనం ఈ రోజున ముదిగొండ పూర్వ విద్యార్థులు గా వివిధ రంగాల్లో రాణించామన్నారు. అందుకోసం ముదిగొండ స్కూలు,మన ప్రాంతం,మన సమాజం అభివృద్ధి కోసం మన అందరం ఎవరి స్థాయిలో వాళ్ళం కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో భాగంగా ముదిగొండ స్కూల్లో చదివి వివిధ రంగాల్లో రాణించిన వారిని ఘనంగా సత్కరించారు.పాఠశాల పూర్వ అధ్యాపకులు వేగినాటి లక్ష్మయ్య,ఆర్. సూర్యనారాయణ సింగ్, వసుంధరా దేవి,బ్రహ్మం సార్ తదితరులను పుష్ప గుచ్ఛాలు,శాలువాలు, జ్ఞాపికల తో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో భాగంగా తమ గురువులను ఘనంగా సన్మానించిన అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్న 1986-87 బ్యాచ్ విద్యార్థులు ముదిగొండ లోని తాము చదువుకున్న పాఠశాల భవనాన్ని సందర్శించి,తమ తరగతి గదిని,తాము ఆడుకున్న ఆటల ప్రదేశాలను తిలకించి,తమ గురువులను తలుచుకుని,గతకాలపు మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.గత జ్ఞాపకాల గుర్తులో భాగంగా పాఠశాల ఆవరణలో కబడ్డీ ఆట ఆడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్లా శ్రీను,కమర్తపు వెంకట్, కమర్తపు వెంకటేశ్వర్లు, చిలుకూరి వీర బ్రహ్మచారి,గుండు మాధవరావు,బయ్యం రమేష్,మాశెట్టి నరేష్, బంకా నాగార్జున,బండి పద్మ,జంపాల రజిని, కాంపాటి లక్ష్మీకాంత,వై. అన్నపూర్ణ,వీ.సరస్వతి,యం.సరస్వతి, విజయలక్ష్మి,సీతమ్మ, సి హెచ్.నాగేశ్వరరావు బయ్యం శ్రీను,బంకా రాములు,కందుల చిన్న వెంకటి,నాగమణి,బైరు న ం ని ం ప ి ా వ , ా లి క ప ా ం గ ం మాధవరావు,నర్సింహాచారి,పగిళ్ల శ్రీను,వెంకటమ్మ,కమర్తపు రామారావు,వెంకటరత్నం,లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు

# పథకాలలో రాజకీయ జోక్యం ఉండకూడదు

- **సీపి ఐ ఎంఎల్ మాస్ లైన్**



**టీ మీడియా ఫిబ్రవరి 9 కొణిజర్ల :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల అమలులో గ్రామ సభ కార్యక్రమాలలో అర్హులకు మాత్రమే ఇవ్వాలని. వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపి ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం కొణిజర్ల లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపుమేరకు కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది గిరీకి వినతి పత్రం సమర్పించరు.ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ పేదలు అతి నిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని. నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు సంక్షేమ పథకాలను ఇవ్వటం సరైంది కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయంగా జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని. గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని. పైరవీ కారులను గ్రామ సభలలో కి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని, సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తడకమల్ల సీతారాములు, డివిజన్ నాయకులు పాశం అప్పారావు, నువ్వు నునావత్ శ్రీనివాస్, వడ్డే సత్యం, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యాలకు హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం కిష్టగిరి తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్యా నాయక్ %ు% లక్ష్మి కుమారుడు సురేష్ %ు% మాధవి ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి %ు% మంజుల కుమారుడు సుమంత్ రెడ్డి %ు% అక్షయ ల రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, వాల్య నాయక్, మోహన్ నాయక్, నందిమల్ల రాము, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

**పుట్టు చీర ఫంక్షన్ కార్యక్రమంలో**
మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన ఖిల్లా గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి యాదగిరి కూతురు ఫంక్షన్ కు హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ ,నాయకులు పి మోహన్ రెడ్డి , పురేందర్ రెడ్డి తదితర లు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ పాయంని ఆహ్వానించిన సేవాలాల్ కమిటీ

**టీ మీడియా,ఫిబ్రవరి 9,అశ్వాపురం:**



అశ్వాపురం సేవా లాల్ సేన కమిటీ మరియ మణుగూరు సేవా లాల్ సేన కమిటీ తరుపున బంజారా కుల దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఈనెల 15 న జరిగే 286 వ జయంతి వేడుకలను అశ్వాపురం మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంక్ వెనుక గల మినీ సేవా ఘడ్ లో అధికారికంగా నిర్వహించగలరని కోరుతూ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆహ్వానం కు పత్రిక అందించడం జరిగింది.అదేవిధంగా జయంతి కార్యక్రమంలో భాగంగా లోగడ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కి మేరమ్మ యాడి(భవాని ) కి గద్దెల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే చేత భూమి పూజా నిర్వహించిన కార్యక్రమము విజయవంతమైనందుకు సేవా లాల్ సేన బృందము మరియు ఎమ్మెల్యే బృందము మిఠాయి పంచుకుంటూ విజయ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సేవా లాల్ సేన అధ్యక్షులు గుగులోత్. రవి నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్యా నాగేశ్వరావు,ఇస్లావత్.శ్రీను నాయక్,, జరుపుల జగన్ నాయక్, మణుగూరు మహిళ సేవా లాల్ సేన, మరియు అశ్వాపురం మండల అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి హుస్సేన్ నాయక్,సేవా లాల్ సేన కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన మొగిలి మల్లికార్జున్ రెడ్డి %ు% నాగవేణి ల కూతురు సంజన పుట్టు చీర ఫంక్షన్ కు హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . సంజన ను అక్షింతలు వేసి దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, మోజర్ల మాజీ సర్పంచులు గట్టు మన్యం ,మార్చ నాగరాజు, పెద్దమందడి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్ , పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సీనియర్ నాయకులు మనిగిళ్ల బాలరాజ్ , గట్టు బాబురావు, బుచ్చి లింగం, చాపల అమృత్ రెడ్డి, సింగం నాగన్న, ఆటో రాములు యాదవ్, శివ నారాయణ, గట్టు రమేష్ , గట్టు ధనంజయ్ , రాజేశ్వర్ రెడ్డి,,రాములు యాదవ్ ,నిరంజన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గట్టు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, గట్టు సతీష్ , గట్టు చంటి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే కోరం

**టీ మీడియా,ఫిబ్రవరి 9,కామేపల్లి :**




ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులుకోరం కనకయ్య ఆదివారం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ సీనియర్నేతగుగులోత్ సంధ్య-భానోత్ జై రామ్ దంపతుల కుమారుడు మేధాన్ష్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,పింజర మడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,తాళ్లగూడెం మాజీ సర్పంచ్ సునిత,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్లమోతు వెంకటరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎంపీ

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా అడ్డాకల్ మండలం, కన్మనూరు గ్రామంలో సీనియర్ నాయకుడు వర్కిటి రాజా వర్దన్ రెడ్డి మనవడు స్వాతి రెడ్డి అశోక్ రెడ్డి కుమారుడి డోరా అలంకరణ సందర్భంగా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ,ఎంపీ. రావుల చంద్రశేఖర్ రెడ్డి, రావుల వరలక్ష్మి దంపతులు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారితో పాటు రాజా వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులు కొత్తకోట బాలయ్య నాయుడు, టిడిపి గౌస్, గ్రామ ప్రజలు తదితరులు చిన్నారిని ఆశీర్వదించిన వారిలో ఉన్నారు. అనంతరం పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నాథమయ్య దశదినకర్మ కార్యక్రమం పాత పల్లి గ్రామంలో అదివారం నిర్వహించడం జరిగింది.ఈ దశదిన కార్యక్రమంలో మాజీ రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నాథమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి , ఎద్దుల సాయినాథ్, రంగాపురం రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ , వేణు , నాయకులు ఎల్లారెడ్డి , మాధవ రెడ్డి, వడ్డే రమేష్ , సీతార వెంకటేశ్వర్లు, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు నివాళులర్పించారు. అనంతరం వనపర్తి మండలం పెద్దగూడెం తాండ లో రాజు నాయక్ కుమార్తె , నార్య నాయక్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై అక్షింతలు వేసి వధూవరులను ఆశీర్వదించారు. వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు ధర్మానాయక్ , దేవుడు నాయక్ , రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ వైద్యానికి ఆర్థికసాయం


**టీ మీడియా,ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి ):**



కారేపల్లికి చెందినఆటో డ్రైవర్ ఎస్‌కె.షఫీ వైద్యం కోసం తోటి ఆటో యూనియన్ ఆదివారం ఆర్థిక సాయం అందించింది. షఫీకి గుండె ఆపరేషన్ జరిగింది. ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో ఆటోయూనియన్ ఆధ్వర్యంలో రూ.11 వేలను షఫీకి అందజేశారు. త్వరగా కోలుకోవాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాగవెల్లి ప్రభాకర్, సైదులు, దంతాల వెంకట్, చింతల శ్రీను, జయం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం పర్చిన వ్యక్తిపై కేసు

**టీ మీడియా,ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి):**




దేవాదాయశాఖ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించిన వాసిరెడ్డి సంపత్‌కుమార్ పై కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోద్కెంది. పోలీసులు కథనం ప్రకారం.. కారేపల్లికి చెందిన వాసిరెడ్డి సంపత్‌కుమార్ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి(సంత) ఆలయం పక్కనే నివాసం ఉంటున్నాడు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందిని వాసిరెడ్డి సంపత్‌కుమార్ మానసికంగా ఇబ్బందులు పెడుతూ విధులకు ఆటంకం కల్గిస్తున్నాడు. దీంతో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, సిబ్బంది రాందాస్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ పిర్యాదుపై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జవాన్ల త్యాగం మరువలేనివి

- **ఎమ్మెల్యే రామదాసు నాయక్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 9 ,కొణిజర్ల :**



దేశ రక్షణకోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రు సైన్యంపై యుద్ధం చేసి ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆర్మీ జవాన్ ల త్యాగాలు మరువ లేమని వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో ఆర్మీ జవాన్ చల్ల శ్రీనివాస్ గత ఏడాది రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు.అన్నవరం గ్రామంలోనీ తన వ్యవసాయక్షేత్రంలో కుటుంబ సభ్యుల సహకారంతో ఆయన జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆదివారం వైరా ఏంఎల్ఏ రాందాస్ నాయక్, స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ సత్యమూర్తి అరుణ్ చేతుల మీదగా విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతి చెందిన ఆర్మీ జవాన్ శ్రీనివాస్ కుటుంబ వివరాలను తల్లి దండ్రులైన చెల్లా.సీతమ్మ,వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకొన్నారు.పుట్టిన వాడు గిట్టక తప్పదని కుటుంబాన్ని ,భార్య పిల్లలను సైతం వదిలి దేశభక్తిపై ప్రేమతో ప్రజల రక్షణకై బోర్డర్ లో ఆర్మీ జవన్ గా ఉద్యోగం చేస్తారని యుద్ధంలో వారు మరణం పొందిన ప్రజల గుండెల్లో ఎప్పుడు పదిలంగానే వుంటారని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చెల్లా.అంజయ్య,కృష్ణయ్య లను ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ ఓదార్చారు.ఎప్పుడు మీకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు పేట్ల.కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా.రాజశేఖర్,సూరంపల్లి రామారావు,ప్రధానోపాధ్యాయులు అచ్యుత్ రమణారావు, కోసూరి.శ్రీనివాసరావు,చేరుకుమల్ల.రవి,గుండ్ల.కోటేశ్వరరావు, చింతనిప్పు.నరసింహారావు, కమటల.రేణుక,రాయల.పుల్లయ్య,ఐవిఒ జిల్లా అధ్యక్షులు జిడుగు. హనుమంతు రావు,గోపాల్ రావు,సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు ధమ్మలపాటి.సుధాకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17వ వార్డులో స్థానిక కార్పొరేటర్ ఆగం రాజు, కౌసల్య కాలనీ సంక్షేమం సంఘం వారు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికిఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ హయంలో నిజాంపేట్ నీ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేసుకొని ఒక మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దామని తెలిపారు, అనంతరం స్థానిక ఆగం రాజు డివిజన్లోని ప్రతి సమస్యని తన దృష్టికి తీసుకువచ్చి డివిజన్ అభివృద్ధికి పాటు పడి ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెందు ముదిరాజ్, బొబ్బా శ్రీను, దశరథ్, ప్రదీప్, సాంబశివారెడ్డి అజయ్ చౌదరి వైయస్సార్, అర్పితా ప్రకాష్, 17వ వార్డు యూత్ అధ్యక్షులు బద్రి, కాలనీ వాసులు ఆకుల చందు, నరేష్, సురేష్, దినేష్, అన్వేష్, సుజాత, మల్లేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం గౌడ్‌ని కలిసిన మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు వెంకటేశ్వర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపారు

## స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ,ఫిబ్రవరి 8, చిన్నచింతకుంట:**



చిన్నచింత కుంట మండలం ఉమ్మాపురం సమీపంలో వెలిసిన పేదల తిరుపతి శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామివారిని సతీసమేతంగా కలిసి దర్శించుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. కూతురు ప్రీతి రెడ్డి, భరత్ రెడ్డి వివాహం సందర్భంగా వివాహ పత్రిక ను మొదట కురుమూర్తి స్వామివారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గం లో శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి తన ఇంటి దైవంగా కొలిచి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి కురుమూర్తి జాతరకు పేరు ప్రతిష్టలు తెచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున

## కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



జీడిమెట్ల132 డివిజన్‌లోని గోదావరి హెూమ్స్, సుచిత్ర రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన “జాతర కన్వెన్షన్ హాల్” ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ కన్వెన్షన్ హాల్ ప్రారంభం కావడం హర్షణీయమైన విషయంమని. పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల కోసం ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి ఆధునిక వేదికలు అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి. సమర్థవంతమైన పద్ధతిలో ఈహాల్ని ర్వహణ సాగించాలని నిర్వాహకులను అభినందిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్ మరియు నిర్వాహకులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

**టీ మీడియా, ఫిబ్రవరి 9, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి , అడ్డాకుల మండలలో పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . మాజీ మంత్రి వెంట పెద్దమందడి అడ్డాకుల మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు సోషల్ మీడియా వారియర్స్ సభ్యులు హాజరు కావడం జరిగింది. అనంతరం వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్త సుమంత్ రెడ్డి ,అక్షయ వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,చిట్యాల రాము,శివ ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలి

- **ఎమ్మెల్యేకు సీపీఐ వినతి**

**టీ మీడియా,ఫిబ్రవరి09,సింగరేణి(కారేపల్లి) :**



అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కారేపల్లి మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు అర్హులు ప్రకటించారని గ్రామాల్లో ఎందరో అర్హులు ఉండగా కొందరికే ఫలాలు అందుతున్నాయన్నారు. పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిలో కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందేలా చూస్తానని చెప్పటం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బోళ్ల.రామస్వామి, నాయకులు చెరుకూరి నరసయ్య, సావిత్రి, బొమ్మల కృష్ణ, నాగవల్లి సుధాకర్, తురక మల్లేష్, చింతల హనుమంతు, ఆకుల రామకృష్ణ, పెద్దమ్మ రాయుడు. పెద్దమ్మ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.